క్లుప్తంగా

ఘనంగా కార్తిక దీపారాధన

ధవళేశ్వరం: వేంకటేశ్వరస్వామి **ఆలయంలో** కార్తిక దీపారాధనను ఆదివారం **రాత్రి ఘనం**గా నిర్వహించారు. అధిక సంఖ్య**లో భక్తులు** స్వామివారిని దర్శించుకొని **దీపారాధన** చేశారు. ఉదయం స్వామివారి మాస **కల్యాణో**త్సవాన్ని వైభవంగా నిర్వహించా**రు. కార్య**క్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ **సాధనాల** చంద్రశేఖర్(శివ) తదితరులు పాల్గొ**న్నారు.**

ఉత్సాహంగా క్విజ్ పోటీలు

ప్రకాశంనగర్: భారత వికాస్ పరిషత్ విశాఖ ప్రాంత ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గౌతమి గ్రంథాలయంలో భారత్ కో జానో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విశాఖ జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.సన్యాసీరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన ప్రకాశ్ విద్యానికేతన్ పాయకరావుపేట, ద్వితీయ బహుమతి విశాఖ ఏలి స్కూల్, తృతీయ బహుమతి సెయింట్ జాన్స్ స్కూల్ అనకాపల్లి పాఠశాలల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విశ్రాంత న్యాయ ఉద్యోగుల సమ్మేళనం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): జిల్లా న్యాయ రంగ విశ్రాంత ఉద్యోగుల 8వ సమ్మేళనం ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ భవనంలో జరిగింది. దీనికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు మెడికల్ బిల్స్ ఏమైనా ఉంటే వెంటనే పాస్ చేస్తున్నామని, ఎంక్వయిరీలో పెండింగ్‌లో లేకుండా చేశామన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందికి విశ్రాంత ఉద్యోగులతో ట్రైనింగ్ క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. విశ్రాంత ఉద్యోగుల సర్వీసెస్ ఉపయోగించుకుంటామన్నారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ కె.ప్రత్యూష కుమారి, అధ్యక్షులు సంపత్ కుమార్, గౌరవ అధ్యక్షుడు ఎం.నాగభాస్కర్, సంస్థ వ్యవస్థాపకులు ఎ.రామలింగస్వామి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ.రామకృష్ణంరాజు, పి.బాబూరావు, డి.సుధాకర్, కె.సూరిబాబు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని నక్షత్ర పూజలు

కడియం: దుళ్లలోని భూ సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శ్రవణ నక్షత్ర పూజలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు పెద్దింటి లక్ష్మణాచార్యులు పర్యవేక్షణ వేదపండితుల సమక్షంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారికి 108 కలశాలతో జలాలు తీసుకువచ్చి అభిషేకించారు. అనంతరం దాతల సహకారంతో కార్తిక వనసమారాధన నిర్వహించారు.

పుస్తకం... విజ్ఞాన హారం

- నేటితో ముగియనున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు
- విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేందుకు కార్యక్రమాలు

సీటీఆర్ఐ: అజ్ఞాన గాఢాంధకారాన్ని తొలగించే అక్షర హారం పుస్తకం.. దైవం కొలువున్న ప్రదేశం దేవాలయమైతే.. జ్ఞానజ్యోతిని వెలిగించే నిలయం గ్రంథాలయం. ఆస్తులు కరిగిపోవచ్చు.. ధనం దొంగలపాలు కావచ్చు.. అనుబంధాలు చెరిగిపోవచ్చు.. కానీ విజ్ఞానాన్ని అందింపుచ్చుకొంటే తనువు చాలించే వరకూ అది జీవితాన్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది. ఆ విజ్ఞానం అందించేవే గ్రంథాలయాలు. పుస్తక పఠనంపై అందరిలో ఆసక్తి పెంచేందుకు గ్రంథాలయ వారోత్సవాలను ఏటా నిర్వహిస్తున్నారు. ఇవి ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యాయి. సోమవారంతో వారోత్సవాలు ముగియనున్నాయి. తొలి రోజు వినూత్నంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, స్వాతంత్ర్య సమర యోధులు జీవిత చరిత్రలపై తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. 18వ తేదీన 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై వ్యాసరచన పోటీలు జరిగాయి. ఆదివారం ఉదయం దిశా చట్టం, మహిళా సాధికారితపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ, బహుమతుల ప్రదానోత్సవం ఉంటుంది.



గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం (ఫైల్)

వందేళ్లకు పైగా చరిత్ర

స్థానిక శ్రీగౌతమీ గ్రంథాలయానికి వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. 1898లో నాళం కృష్ణారావు నాళంవారి సత్రంలో గ్రంథాలయాన్ని స్థాపించి తరువాత దానికి శ్రీవీరేశలింగం పుస్తక బాండాగారమని పేరుపెట్టి నడిపారు. 1911లో అద్దంకి సత్యనారాయణశర్మ స్థాపించిన వసురాయ గ్రంథాలయం, 1914లో ప్రారంభమైన సర్వజన పుస్తక బాండాగారం వంటివి వీరేశలింగం పుస్తక బాండాగారంలో విలీనం అయ్యాయి. ఇదే గౌతమీ గ్రంథాలయంగా రూపుదిద్దుకుంది. 1920లో వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్నీసుపేటలో ఉన్న గ్రంథాలయాన్ని ప్రస్తుతం ఉన్న ప్రాంతానికి మార్చారు. ఇదీ గౌతమీ గ్రంథాలయంగా భాసిల్లుతుంది. ఇక్కడ నేటికీ 1.20 లక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 40 వేల పుస్తకాలు అతి ప్రాచీనమైనవి రాతప్రతులు, పత్రికలు, 430 తాళపత్ర ప్రతులు ఉన్నాయి. సుమారు 6 వేల మంది గ్రంథాలయ సభ్యులుగా ఉన్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ గ్రంథాలయం పనిచేస్తుంది. 1950కు ముందు ముద్రించిన సుమారు 12 వేల అతి ప్రాచీన పుస్తకాలు వరకూ డిజిటలైజేషన్ జరిగాయి.

జ్ఞాన సముపార్జన కోసం..



నేటి యువత అరచేతిలో ఉన్న మొబైల్‌లో వారికి కావాల్సిన విషయం క్షణాల్లో ప్రత్యక్షమవుతుంది. టెక్నాలజీ ఎంత పెరిగినా గ్రంథాలయ విశిష్టత వీటికి రాదు. జ్ఞాన సమపార్జన కోసం గ్రంథాలయాల్లో పుస్తకాలు ఉపయోగపడతాయి. నేను రచయితగా అనేక పుస్తకాలు రాసినా రిపరెన్స్‌ల కోసం గ్రంథాలయానికి తరచూ వెళ్తుంటా.

– డాక్టర్ పీవీబీ సంజీవరావు, తెలుగు పరిశోధకుడు

పాఠకుల సంఖ్య తగ్గలేదు



రాజమహేంద్రవరంలోని గౌతమీ గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య తగ్గలేదు. రోజుకు 200 నుంచి 500 వరకూ పాఠకులు ఇక్కడకు వచ్చి వారికి కావాల్సిన పుస్తకాలను, గ్రంథాలను చదువుతున్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

– శ్రీదేవి, గ్రంథాలయ అధికారి, శ్రీగౌతమీ ప్రాంతీయ గ్రంథాలయం

సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నా..



నేను సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నా. సివిల్స్‌కు సంబంధించిన పుస్తకాలన్నీ గ్రంథాలయంలో లభిస్తున్నాయి. రోజూ గౌతమీ గ్రంథాలయానికి వచ్చి కావాల్సిన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు తీసుకుని చదువుకుంటున్నాను. ఇది నాకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

– బి.ఉమామేఘన, విద్యార్థిని

కొంత సమయం కేటాయిస్తా..



నేను డీఎస్సీకి సిద్ధం అవుతున్నా. విద్యార్థులకు ఉపయుక్తమైన పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోజూ లైబ్రరీకి వచ్చి చదివితేనే కాని చదివినట్లు ఉండదు. అందుకే ఎంత బిజీగా ఉన్నా లైబ్రరీకి కొంత సమయం కేటాయిస్తున్నాను.

– ప్రభు, విద్యార్థి

నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్ర'కు రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రకాశం నగర్: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం ‹ఆడుదాం ఆంధ్ర› అనే పేరుతో ఆటల పోటీలను నిర్వహిస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్, అర్బన్ రేంజ్ డి.ఐ.బి.దిలీప్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు ఆదివారం నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందన్నారు. 15ఏళ్ల నిండిన వారు అర్హులని, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అనర్హులని తెలిపారు. కబడ్డీ, ఖోఖో, బ్యాట్మింటన్, వాలీబాల్, క్రికెట్ ఆటల్లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ, మండల స్థాయిలో డిసెంబరు 21వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకూ, నియోజకవర్గ స్థాయిలో జనవరి 5వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకూ జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో జనవరి 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు, రాష్ట్ర స్థాయిలో జనవరి 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకూ ఈ పోటీలు జరగుతాయన్నారు. ప్రతి గేమ్‌కి 2 జట్లు ఉండాలని, కబడ్డీ ఒక జట్టుకు 12 మంది, ఖోఖో ఒక జట్టుకు 16 మంది, క్రికెట్ ఒక జట్టుకు 16 మంది, వాలీబాల్ జట్టుకు 12 మంది, బ్యాట్మింటన్ జట్టుకు ఇద్దరు చొప్పున ఉండాలన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయ వార్షికోత్సవం

రాజమహేంద్రవరం రూరల్: శాటిలైట్‌సిటీ బీ బ్లాక్ పాతపేటలో గణపతినాగబంధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయ 8వ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. గుడి నిర్మాణ కర్త బత్తిన అప్పారావు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొమ్మశ్రీను, వైఎస్సార్ సీపీ నేతలు మీగడ గంగాధరరావు, ఈదరాడ సూర్యచంద్రరావు, దొడ్డి సుధాకర్, ప్రసాద్, తోనంగి శ్రీను, గొడ్డి ఉమామహేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

తెలికుల సంఘీయుల అభ్యున్నతికి కృషి

- కార్తిక వనసమారాధన శంఖారావంలో వక్తలు వెల్లడి

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అఖిల గాండ్ల తెలికుల, దేవ తెలికుల సంఘీయుల అభ్యున్నతే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే కార్యాచరణలో భాగంగా కార్తిక వనసమారాధన శంఖారావం ఏర్పాటు చేసినట్లు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలో చందన గార్డెన్స్‌లో రాష్ట్ర అఖిలగాండ్ల, తెలికుల, దేవతెలికుల వనసమారాధన శంఖారావం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ, రాజమహేంద్రవరం సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు, కన్వీనర్ నరవ అనంతం, స్టేట్ కోఆర్డినేటర్ నరవగోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సభను రాష్ట్ర అధ్యక్షుడు గ్రోసు సుబ్బారావు శంఖం ఊది ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, సంఘనేత గ్రోసు గోపాలయ్య చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. గ్రోసు సుబ్బారావు, రాష్ట్ర దేవతెలికుల సమాఖ్య అధ్యక్షులు అడ్డా వెంకటరాజు, విశాఖ మాజీ డిప్యూటీ మేయర్ దాది సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బుర్రా మధుసూదనరావు, రాష్ట్ర కోశాధికారి గాది చిన్ననాగరాజు, రాష్ట్ర తెలికుల గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ సంకిన భవానీప్రియ, రాష్ట్రనేతలు కాశిన సత్యనారాయణ, ఎన్నేటి తాతారావు, అంబటి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీలు గానుగుని శ్రీనివాసరావు, బొచ్చల పుల్లయ్య, ముఖ్యనేతలు అఖిలగాండ్ల తెలికుల, దేవతెలికుల సంఘీయులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. ముందుగా మున్సిపల్ స్టేడియం నుంచి సభావేదికకు భారీ ర్యాలీ నిర్వహించారు.



వనసమారాధనలో శంఖం పూరిస్తున్న గ్రోసుసుబ్బారావు, సంఘనేతలు

ప్రజాప్రతినిధుల సంఘీభావం

తెలికుల కార్తిక వనసమారాధనలో రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్, వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి అప్పారావు, కందుల దుర్గేష్, వైఎస్సార్ సీపీ నేత కోడి ప్రవీణ్ కుమార్, టీడీపీ నేతలు వాసిరెడ్డి రాంబాబు, ఆదిరెడ్డి వాసు తదితరులు సంఘీభావం తెలిపారు. తెలికుల కులస్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఎంపీ భరత్, జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాటూరి మంగతాయారు అన్నారు. స్థానిక ఇన్నీసుపేట శాఖ గ్రంథాలయంలో రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళా దినోత్సవం, ఇందిరాగాంధీ జయంతి సభ నిర్వహించారు. అనంతరం దిశ చట్టంపై అవగాహన, వైజ్ఞానిక ప్రదర్శన, హ్యాండ్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాటూరి మంగతాయారు, విజయ శంకర నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక నాగలక్ష్మి పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయ నిర్ణేతలుగా మల్లీశ్వరి, కల్యాణిరెడ్డి వ్యవహరించారని లైబ్రేరియన్ శ్రీదేవి తెలిపారు. అనంతరం పుస్తక ప్రదర్శన జరిగింది. ఆల్కాట్‌తోట శాఖాగ్రంథాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు దేశభక్తి గేయాలపై పోటీలు నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దిశా చట్టం, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి కొత్తపల్లి రమ్యశ్రీ,పాఠకులు పాల్గొన్నారు.



హ్యాండ్‌క్రాఫ్ట్ పోటీల్లో ప్రదర్శించిన బొమ్మలతో విద్యార్థులు

లైబ్రరీలో మహిళా దినోత్సవం

కడియం: జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడియం శాఖ గ్రంథాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన మహిళా ప్రముఖులు లక్ష్మీశ్రీనివాస్, సౌందర్య, డాక్టర్ కస్తూరి, డాక్టర్ ఇందిరా భారతిరాయ్‌లు విచ్చేసి దిశ చట్టం–మహిళా సాధికారత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రముఖులను ఘనంగా సత్కరించారు. లైబ్రేరియన్ శెట్టిపల్లి శ్రీదేవినిర్మల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహుజన ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం



కార్యక్రమంలో జక్కంపూడి విజయలక్ష్మికి జ్ఞాపికను అందజేస్తున్న వై.వి.రావు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): బహుజన ఫౌండేషన్ చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఐఎల్‌టీడీ జంక్షన్‌లో బహుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన అవగాహన కేంద్రాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ 2006వ సంవత్సరం నుంచి బహుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వారికి నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధికి బాటలు వేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలకు టైలరింగ్, కంప్యూటర్ తదితర వాటిలో శిక్షణ ఇచ్చి, వారు ఆర్థికంగా నిలదొక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా బహుజన ఫౌండేషన్ చైర్మన్ వై.వి.రావును ఆమె అభినందించారు. బహుజన ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి

రాజమహేంద్రవరం సిటీ: దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం నగరంలో వేడుకలు నిర్వహించారు. నగరంలోని చర్చి గేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణకుమారి, బాలే పల్లి మురళీధర్, బోడా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కడియం: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని వేమగిరి కొండపైగల బుద్దవిహారాలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. విహారా నిర్వాహకులు యార్లగడ్డ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిర సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వీరబాబు, సజ్జా రాముడు, బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం సోమాలమ్మ గుడి ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మంగళవారపుపేటకు చెందిన సేపేని సురేష్‌ను అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ నార్త్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.వి.రమణ తెలిపారు. అతని నుంచి 180 ఎంఎల్ 16 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అరెస్టు చేసిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఎస్ఈబీ పోలీసులు

93 కిలోల గంజాయి స్వాధీనం

నల్లజర్ల: ఏజెన్సీ ప్రాంతం నుంచి మహారాష్ట్ర షోలాపూర్‌కు ఎగుమతి అవుతున్న 93 కిలో గంజాయిని ఆదివారం మధ్యాహ్నం అనంతపల్లి టోల్‌ప్లాజా వద్ద నల్లజర్ల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ సున్న రాజు కథనం ప్రకారం తమకు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం వీరవల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో మహరాష్ట్రలోని షోలాపూర్‌కు తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

నేడు ఆర్ట్స్ కళాశాలలో అపురూప గ్రంథాల ప్రదర్శన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 20వ తేదీన అపురూప గ్రంథాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు ఆదివారం తెలిపారు. వారం రోజుల నుంచి కళాశాల గ్రంథాలయ నిర్వహణ సమితి, సిబ్బంది ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చివరి రోజు ఈ ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. దీనిని నన్నయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ జి.సుధాకర్ ప్రారంభిస్తారన్నారు.

బాలుడి అదృశ్యం



మణికంఠ(పాతచిత్రం)

రాజమహేంద్రవరం రూరల్: బంధువుల ఇంటికి వచ్చిన తన ఐదేళ్ల కుమారుడు బయటకు వచ్చి తప్పిపోయాడని ఏలూరు పాతబస్టాండ్ ప్రాంతానికి చెందిన ఆకెళ్ల జగదీశ్వరి ఆదివారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కథనం ప్రకారం ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లి గ్రామానికి చెందిన ఆకెళ్ల జగదీశ్వరి ప్రస్తుతం ఏలూరు పాతబస్టాండ్ ప్రాంతంలో ఉంటుంది. శనివారం జగదీశ్వరి తన ఐదేళ్ల కుమారుడు ఆకెళ్ళ మణికంఠ(మణిబాబు)ను తీసుకుని రాజమహేంద్రవరం ఆవవాంబే కాలనీలో మేనత్త కుమార్తె పుట్టిన రోజు వేడుకలకు వచ్చారు. ఆ వేడుకల అనంతరం మణికంఠను అక్కడ వదిలి అదే ప్రాంతంలో ఉంటున్న బంధువులు ఇంటికి జగదీశ్వరి వెళ్లింది. ఆదివారం ఉదయం మణికంఠ తన కోసం బయటకు వచ్చి తప్పిపోయాడని జగదీశ్వరి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బొమ్మూరు ఎస్సై మహమ్మద్ జుబేర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మణికంఠ ఆచూకీ తెలిసిన వారు బొమ్మూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ 94407 96533, ఎస్సై 94914 26100 ఫోన్ నంబర్లకు తెలియజేయాలని ఎస్సై జుబేర్ తెలిపారు.

యూటీఎఫ్ నగర కౌన్సిల్ ఎన్నిక

కంబాలచెరువు: యూటీఎఫ్ రాజమహేంద్రవరం నగర శాఖ కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ ముత్తారావు యూటీఎఫ్ హోంలో ఆదివారం జరిగింది. కార్యక్రమాన్ని ఎస్.రవిబాబు ప్రారంభించి మాట్లాడుతూ సంవత్సర కాలంగా యూటీఎఫ్ నగర శాఖ ఉపాధ్యాయుల కోసం చేసిన కృషిని వివరించారు. యూటీఎఫ్ విద్యావ్యవస్థ పటిష్ఠతకు చేస్తున్న కృషి, ఉపాధ్యాయులపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు. అనంతరం ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జీవో నంబర్ 117 రద్దు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, పీఎఫ్ సమస్య, మెడికల్ రీయంబర్స్‌మెంట్ సమస్యలు పరిష్కరించాలని పలు తీర్మానాలను కౌన్సిల్ ఆమోదించింది. ఈ సందర్భంగా నిర్వహించిన నగర కౌన్సిల్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రమేష్ బాబు వ్యవహరించారు. నగరశాఖ కౌన్సిల్ సభ్యులు నగర శాఖ నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వి.కృష్ణమోహన్, అధ్యక్షుడిగా జీవీవీ అప్పారావు, సహధ్యక్షులుగా ఎం.నరేష్, జేడీ సుహాసిని, ప్రధాన కార్యదర్శిగా జీవీవీ.సుబ్బారావు, కోశాధికారిగా ఎస్.తేజ విజయ్‌కుమార్, ఆడిటర్‌గా సీహెచ్‌వీ గంగాధరరావు ఎన్నికయ్యారు.



యూటీఎఫ్ నగర కౌన్సిల్‌లో ఎన్నికైన నూతన కార్యవర్గం

ప్రతి మనిషీ ప్రేమ, కరుణ కలిగి ఉండాలి

రాజమహేంద్రవరం రూరల్: ప్రతి మనిషీ ప్రేమ, దయ, జాలి, కరుణతో ఉండాలని ఏపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ అన్నారు. కొంతమూరు శానిటోరియం దగ్గర సీయోను స్వస్థశాల షారోన్ గృహంలో రాకడ సిద్ధపాటు ఉజ్జీవ మహిమ సభలు బైబిల్‌మిషన్ ఆధ్వర్యంలో సంఘ కాపరులు రెవరెండ్ పి.ఎర్నెస్ట్ మోజస్ నేతృత్వంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ బైబిల్ మిషన్ ద్వారా జరుగుతున్న దేవుని సేవ, సామాజిక సేవలను అభినందించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా క్రైస్తవులు ఇక్కడ సుఖ సంతోషాలతో మెలుగుతున్నారంటే దానికి ముఖ్య కారణం క్రైస్తవులపై సీఎం జగన్‌కు ఉన్న నిబద్ధత చిత్తశుద్ధి వల్లనేనని చెప్పారు. సంఘ కాపరులకు మూడో విడత గౌరవ వేతనం అందించేలా త్వరలోనే నిర్ణయం తీసుకుంటారన్నారు. సభకు రెవరెండ్ పి.జాన్ పాల్ అధ్యక్షత వహించగా, వాక్యోపదేశకులు రెవరెండ్ ఎం.విజయసారథి, ఏపీ ఎస్సీ ఎంఎఫ్‌సీ డైరెక్టర్ కొండ జాన్ వెస్లీ, క్రైస్తవులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

రాజ్యాధికారమే లక్ష్యంగా..

- ఎమ్మెల్సీ కుదుపూడి సూర్యనారాయణరావు
- ఉత్సాహంగా శెట్టిబలిజ వనభోజన మహోత్సవం

ప్రకాశం నగర్: అన్ని బీసీ కులాలను కలుపుకొని రాజ్యాధికారం కోసం కృషి చేస్తామని ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ సంఘం కన్వీనర్, ఎమ్మెల్సీ కుదుపూడి సూర్యనారాయణరావు అన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జేఎన్ రోడ్డులోని ప్రభు గార్డెన్స్‌లో కార్తిక వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కుదుపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల తరపున పోరాడే కులం శెట్టిబలిజ కులమని అన్నారు. గతంలో బీసీ ‹బి› లో ఉన్నప్పుడు గౌడ, శెట్టిబలిజ, యాత, ఈడిగ శ్రీశయన కులాలకు సమాన ఉద్యోగ అవకాశాలు ఉండేవని వివరించారు. అన్ని బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడమే కాకుండా శెట్టి బలిజల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘం పటిష్ఠతకు, సంఘీయుల ఐక్యతకు కృషి చేస్తున్న కుదుపూడి సూర్యనారాయణరావుని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి సానబోయిన రామారావు తదితరులు అభినందించారు. ఎప్పుడూ అండగా ఉంటామని రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షుడు మేడిశెట్టి తాతబ్బాయి, గౌరవాధ్యక్షుడు దొమ్మేటి సుధాకర్, ఉపాధ్యక్షుడు అప్పారి జయప్రకాష్, కార్యదర్శి ఇళ్ల శివప్రసాద్, కోశాధికారి గుబ్బల తులసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శెట్టిబలిజ వనభోజన మహోత్సవం ఐక్యత చాటుతున్న సంఘీయులు

ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ Indian Bank

జోనల్ ఆఫీస్ రాజమండ్రి

డోర్ నెం.79-3-7, 3వ అంతస్తు, ఆర్‌టిసి కాంప్లెక్స్ (క్రోమా బిల్డింగ్), ఆర్‌కె ప్లాజా, రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.533101.
ఫోన్ నెం. : 0883-2439988 / 2477488, ఈ-మెయిల్ ఐడి : ZORAJAHMUNDRY@indianbank.co.in

అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible] "పత్యేక ఎలా ఉన్నది" "అక్కడ ఆలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.21.12.2023 న [illegible]

అలమూరు బ్రాంచ్

1 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ నదీపం శ్రీ రామచంద్ర మూర్తి, తండ్రి. శ్రీ నదీపం [illegible] రావు & 2) శ్రీమతి నదీపం శ్యామల, భర్త. శ్రీ నదీపం శ్రీ రామ చంద్ర మూర్తి.
తేది.14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.13,88,174/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ డివిజన్, [illegible] C.No.7528/2012/R, TLP No.7528/34/2012/R [illegible] మొత్తం విస్తీర్ణం 1191 చ.గ.లు [illegible]

రిజర్వు ధర : రూ.42,90,000/- | ధరావత్తు మొత్తం : రూ.4,29,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB061019823970

2 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ జక్కంపూడి జగపతి రావు, తండ్రి. శ్రీ కె. నారాయణ స్వామి & 2) శ్రీమతి జక్కంపూడి శ్రీదేవి, భర్త. శ్రీ జక్కంపూడి జగపతి రావు
తేది.14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.16,34,100/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్ డివిజన్, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామం, ఆర్.ఎస్.నెం.293 లే-అవుట్ లోని C.No.7528/2012/R, TLP No.7528/34/2012/R [illegible] మొత్తం విస్తీర్ణం 1195 చ.గ.లు [illegible]

రిజర్వు ధర : రూ.43,10,000/- | ధరావత్తు మొత్తం : రూ.4,31,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB061019687680

అమలాపురం బ్రాంచ్

3 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ [illegible] సురేష్ బాబు, తండ్రి. శ్రీ వెంకటేశ్వర రావు, [illegible] 2) శ్రీ [illegible], తండ్రి. సత్యనారాయణ, నెం.1-71, [illegible] అమలాపురం-533 202, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది.14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.12,99,085/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible] 272 చ.గ.లు [illegible]
హద్దులు : [illegible] ఉత్తరం : 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : 12 అడుగుల వెడల్పు రోడ్డు.
ఈ హద్దుల యందు మొత్తం విస్తీర్ణం 272 చ.గ.లులోని అన్ని అనుబంధ హక్కులతో కలదు.

రిజర్వు ధర : రూ.15,23,000/- | ధరావత్తు మొత్తం : రూ.1,52,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB067042807450

భాస్కర్‌నగర్ బ్రాంచ్

4 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ దువ్వలపూడి శ్రీనివాస రావు, [illegible] 2) శ్రీమతి దువ్వలపూడి [illegible] 3) Ms. దువ్వలపూడి [illegible] కాకినాడ-533003.
తేది.24.04.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.34,05,493/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.36,50,000/- | ధరావత్తు మొత్తం : రూ.4,00,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB068130306081

కాకినాడ మెయిన్ బ్రాంచ్

5 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) మెసర్స్ శ్రీ వీర వెంకట జనరల్ స్టోర్స్ [illegible] 2) శ్రీ జి. కాశీ విశ్వనాథం, [illegible] 3) శ్రీమతి గోలకపల్లి వీర వెంకట వనజ లక్ష్మి, భర్త. [illegible] కాశీ విశ్వనాథం, [illegible]
తేది.14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.56,43,101/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.38,00,000/- | ధరావత్తు మొత్తం : రూ.3,80,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB064527120010

సూర్యారావుపేట బ్రాంచ్

6 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : శ్రీ మొహమ్మద్ ఖాజా మొహిద్దీన్, [illegible] కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా-533001.
తేది.14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.39,32,514/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible] విస్తీర్ణం 141.94 చ.గ.లు.

రిజర్వు ధర : రూ.10,49,681/- | ధరావత్తు మొత్తం : రూ.1,05,000/- | ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD07

7 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : శ్రీ [illegible] వీర వెంకట సత్య గోపాల కృష్ణ, [illegible]
తేది.14.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.35,50,666/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible] విస్తీర్ణం 183.33 చ.గ.లు.

రిజర్వు ధర : రూ.10,20,604/- | ధరావత్తు మొత్తం : రూ.1,02,000/- | ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD14

8 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.19.07.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.34,98,733/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.10,20,604/- | ధరావత్తు మొత్తం : రూ.1,02,000/- | ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD10

9 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.13.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.37,29,427/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.18,31,000/- | ధరావత్తు మొత్తం : రూ.1,83,000/- | ఆస్తి ఐడి నెం. : IDIBSRPKKD13

రాజమండ్రి బ్రాంచ్

10 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : 1) మెసర్స్ శ్రీ రత్న పేపర్ ప్రొడక్ట్స్, [illegible] 2) శ్రీ వెలివేటి విజయ్, [illegible] 3) శ్రీ వెలివేటి సాయి సీతాపతి, [illegible] 4) శ్రీ వెలివేటి వెంకట సత్య త్రినాథ మల్లికార్జున రావు, [illegible] 5) శ్రీమతి వెలివేటి ఉమా పార్వతి, [illegible] రాజమండ్రి-533101.
తేది.05.07.2022 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.3,51,55,991/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్-1 : ఏ-షెడ్యూల్ : [illegible] దస్తావేజు నెం.9501/2007 తేది.27.09.2007 [illegible]
బి-షెడ్యూల్ : [illegible]

రిజర్వు ధర : రూ.28,80,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,88,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB06739170673A

ఐటమ్-2 : ఏ-షెడ్యూల్ : [illegible] దస్తావేజు నెం.3530/2008, తేది.28.06.2008 & దస్తావేజు నెం.3531/2008 తేది.28.06.2008 [illegible]
బి-షెడ్యూల్ : [illegible]

రిజర్వు ధర : రూ.27,90,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,79,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB06739170673D

ఐటమ్-3 : ఏ-షెడ్యూల్ : శ్రీమతి వెలివేటి ఉమా పార్వతి, [illegible] దస్తావేజు నెం.2611/2010, తేది.26.04.2010 [illegible]

రిజర్వు ధర : రూ.31,36,000/- | ధరావత్తు మొత్తం : రూ.3,13,600/- | ఆస్తి ఐడి నెం. : IDIB067391700673C

ఐటమ్-4 : ఏ-షెడ్యూల్ : శ్రీ వెలివేటి విజయ్, [illegible] దస్తావేజు నెం.2515/2018, తేది.26.04.2010 & [illegible]
బి-షెడ్యూల్ : [illegible]

రిజర్వు ధర : రూ.27,90,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,79,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB06739170673B

కమ్యూనిటీ హాలుకు స్థలం కేటాయిస్తాం

పద్మశాలీల వన సమారాధనలో ఎంపీ భరత్, జక్కంపూడి విజయలక్ష్మి, గూడూరి శ్రీనివాస్ హామీ



ఎంపీ భరత్‌ను సత్కరిస్తున్న పద్మశాలీయ సంక్షేమ సంఘం పెద్దలు, చిత్రంలో సిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్



జక్కంపూడి విజయలక్ష్మిని సత్కరిస్తున్న పద్మశాలీయ సంక్షేమ సంఘ పెద్దలు

రాజమహేంద్రవరం రూరల్: పద్మశాలీల సామాజిక భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వ పరంగా కృషి చేసి మంజూరు చేయిస్తానని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ హామీ, వైఎస్సార్ సీపీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, సిటీ కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని బెస్ట్‌ప్రైజ్ వెనుక ఉన్న చెరుకూరి వీర్రాజు కొబ్బరి తోటలో పద్మశాలీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ భరత్, జక్కంపూడి విజయలక్ష్మి, గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలకు పైగా కమ్యూనిటీ హాలుకు స్థలం మంజూరు చేయాలని అన్ని పార్టీల పెద్దలను, నాయకులను, ప్రభుత్వాలను కోరినా ఫలితం లేకపోయిందన్నారు. కమ్యూనిటీ హాలు అనేది తమ చిరకాల వాంఛ అని, స్థలం మంజూరు చేయిస్తే భవనం నిర్మించుకుంటామని విన్నవించారు. దీనిపై సానుకూలంగా ఎంపీ భరత్, జకంపూడి విజయలక్ష్మిలు స్పందిస్తూ తప్పక స్థలం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అత్యధిక జనాభా కలిగిన వీవర్స్‌కు కమ్యూనిటీ భవనం ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతుసూర్యప్రకాశరావు, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, టీడీపీ నేత ఆదిరెడ్డి వాసు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు జామిశెట్టి గాంధీ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యర్రమోతు ధర్మరాజు, ఇమ్మంది కన్నారావు, కోశాధికారి నీలంబాబ్జీ, సంఘపెద్దలు సప్పా దుర్గాప్రసాద్, సప్పా ఆదినారాయణ, మాజీ సర్పంచ్ మత్సేటి ప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటమి రేపటి గెలుపునకు నాంది

ఎంపీ మార్గాని భరత్‌రామ్

ప్రకాశం నగర్: అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి ఆస్ట్రేలియా వెర్సస్ ఇండియా జట్ల మధ్య హోరాహోరీగా జరిగిన వరల్డ్ కప్ ఫైనల్స్‌లో భారత్ ఓటమి చవిచూడడంతో రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ ఒకింత నిరుత్సాహ పడినట్టు కనిపించినా.. విజయం సాధించిన ఆస్ట్రేలియా జట్టుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఆదివారం రాత్రి ఎంపీ భరత్ మీడియాతో మాట్లాడుతూ ఇది ఊహించని ఫలితం అన్నారు. ఆటలో ఎవరో ఒకరు మాత్రమే గెలుస్తారని, దేనినైనా పోటీతత్వంతో స్వీకరించాలన్నారు. భారతీయులు ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తుందని ఆశించారని వారి ఆశలు కలలు ఫలించేలా టీమ్ ఇండియా జట్టు శత విధాలా ప్రయత్నించిందన్నారు. టీం ఇండియా కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ఓటమి విజయానికి నాంది అన్నారు. నగర వాసులు ఎంతో ఉత్సాహంగా ఆర్ట్స్ కళాశాలకు వచ్చి క్రికెట్ మ్యాచ్‌ను తిలకించినందుకు ఎంపీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు.

అన్నసమారాధన

ధవళేశ్వరం: కార్తిక మాసం సందర్భంగా ధవళేశ్వరం గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

సర్పవరం రోడ్ బ్రాంచ్

11 ఋణగ్రహీత & హామీదారు పేరు మరియు చిరునామా : 1) మెసర్స్ వెంకటేశ్వర ఫ్రోజన్ ఫుడ్స్, డి.నెం.11-17-11 [illegible] 2) శ్రీ [illegible] వీర వెంకట రమణ, [illegible] డి.నెం.3-76/511, [illegible] 3) శ్రీ కె. సుబ్రహ్మణ్యం, [illegible] 44-10-15, [illegible] కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533001. 4) శ్రీ జి. శ్రీనివాస రావు, [illegible] 1-4/13, [illegible] ఆంధ్రప్రదేశ్-531019. 5) శ్రీ ఎ. వెంకటరావు, [illegible] 39-7-39, [illegible] ఆంధ్రప్రదేశ్-533001. 6) శ్రీ ఎస్. శ్రీనివాస్, [illegible] 70-14-14/2, [illegible] ఆంధ్రప్రదేశ్-533003.
తేది.31.08.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.26,85,667/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible] సర్వే నెం.241 [illegible] ఎకరా 4.52 సెంట్లలోని ఎకరా 0.42 సెంట్లు మరియు 150 చ.గ.లు [illegible] డి.నెం.3-115, అసెస్‌మెంట్ 465 తో కలదు.

రిజర్వు ధర : రూ.21,00,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,10,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB068604351001

మోరంపూడి బ్రాంచ్

12 ఋణగ్రహీత & హామీదారు పేరు మరియు చిరునామా : 1) శ్రీ బంగారు దేవి ప్రసాద్ (ఋణగ్రహీత), [illegible] 2) శ్రీమతి బంగారు [illegible] (హామీదారు), [illegible]
తేది.18.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.30,62,425/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible] రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.1202/2018, తేది.05-02-2018.

రిజర్వు ధర : రూ.24,00,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,40,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB50432312406

మండపేట బ్రాంచ్

13 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.16.11.2022 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.36,73,958/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]
కొలతలు మరియు హద్దులు : ఐటమ్-1 [illegible] (51-49 చ.గ.లు) [illegible]
ఐటమ్-2 (స్థలం యొక్క విస్తీర్ణం 7-44 చ.గ.లు) : [illegible]
ఐటమ్-3 (స్థలం యొక్క విస్తీర్ణం 13-34 చ.గ.లు) : [illegible]
ఐటమ్-4 [illegible] (67-11 చ.గ.లు) : [illegible]

రిజర్వు ధర : రూ.25,84,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,60,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB065769786721

14 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.07.08.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.13,29,515/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]
(రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు తేది.15.06.2013 యొక్క దస్తావేజు నెం.5043/2013 [illegible])

రిజర్వు ధర : రూ.17,20,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,00,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB065247928040

మాధవపట్నం బ్రాంచ్

15 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.01.09.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.32,36,566/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.17,60,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,00,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB067095100051

16 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.01.09.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.32,31,400/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.17,60,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,00,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB06709504024

17 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.23.01.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.29,14,156/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.17,60,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,00,000/- | ఆస్తి ఐడి నెం. : IDIB06709494923

పురుషోత్తపట్నం బ్రాంచ్

18 ఋణగ్రహీత & హామీదారు పేర్లు మరియు చిరునామా : [illegible]
తేది.17.11.2023 నాటికి రావలసిన బకాయి మొత్తం : రూ.6,69,720/- [illegible] + భవిష్య వడ్డీ + వర్తించు ఛార్జీలు.
స్థిరాస్తుల వివరములు : [illegible]

రిజర్వు ధర : రూ.21,79,000/- | ధరావత్తు మొత్తం : రూ.2,17,900/- | ఆస్తి ఐడి నెం. : IDIB064206281270

* పైన తెలిపిన అన్ని ఆస్తులకు వర్తించును. * ఆస్తి/ల పై ఋణభారములు ఏమైనా ఉన్నవో : లేవు

బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- లు గా నిర్ణయించడమైనది.

ఇ-వేలం తేది & సమయం : 21-12-2023, ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) [illegible] MSTC హెల్ప్‌డెస్క్ నెంబర్ 033-23400020/23400021/23400022 [illegible] MSTC Ltd [illegible] ibapiop@mstcecommerce.com ను మరియు EMD [illegible] ibapifin@mstcecommerce.com ను సంప్రదించవచ్చును.
[illegible] https://ibapi.in ను సందర్శించగలరు. [illegible] హెల్ప్‌లైన్ నెంబర్ 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి.
https://ibapi.in మరియు www.mstcecommerce.com [illegible]

తేది : 16.11.2023, ప్రదేశం : రాజమండ్రి | సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, రాజమండ్రి